# ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 09 ఏప్రిల్ ,2024,పేజీలు 08






## అబద్దాల పునాదుల మీద పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎపుడు అమలు చేస్తారో చెప్పి ఓట్లు అడగాలి
- కాంగ్రెస్ అబద్దాలతో మరోసారి మోసం మోసపోవద్దు
- పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పల ఈశ్వర్



**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్08,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దపు పునాదుల మీద పాలన సాగిస్తున్నదని పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.సోమవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం తగలబడి పోయిన అధికారం కావాలనే కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని అన్నారు.శాసన సభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తు శుద్ధి లేదని అన్నారు.ఒక వైపు ప్రజలు నీటి కొరతతో అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూడడంలేదని,రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అధనంగా రూ.ఐదు వందలను బోనస్‌గా ఇచ్చి వరి కోనుగోలు చేస్తామని చెప్పి అమలు చేకుండా రైతులను మోసం చేస్తున్నదని అన్నారు.మరో వైపు నిరుద్యోగులకు ఉద్యోగ భృతి మాట ఏమోకానీ టెట్ పరీక్ష ఫీజును వెయ్యి రూపాయలకు పెంచి నిరుద్యోగులపై అధనంగా ఆర్థిక భారాన్ని మోపిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు నెలలు గడుస్తున్న రైతు ఋణమాఫీ ఊసే ఎత్తడంలేదని,ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న రైతుల ఖాతాలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఋణమాఫీ ఎపుడు చేస్తారో రైతులకు చెప్పాలని డిమాండ్ చేసారు.ఎన్నికల సమయంలో అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎపుడు అమలు చేస్తారో చెప్పి ఓట్లకోసం ప్రచారాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్కసుమన్,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,మంచిర్యాల పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద బీజేపీని గద్దె దించాలి.మంత్రి సీతక్క పిలుపు

- త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబానిది- మంత్రి
- జిల్లాకేంద్రంలో బూత్ లెవెల్ ఏజెంట్లు కోఆర్డినేటర్ల సమావేశం
- ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



2 లో

## పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు కృషి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



3 లో

## చెరువు పూడిక మరిచారా..?

**బోథ్ ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని కరాత్వడ గ్రామ శివారులో గల చెరువు పూడిక తీయక మట్టి విపరీతంగ పేరుకు పోయింది.గత కొన్ని సంవత్సరాలనుండి పూడిక పనులు జరగక మట్టి తొ పూర్తిగా నిండిపోయింది. దీంతో చెరువు పూర్తిస్తాయిలో నీరు నిండక, ఆయకట్టు రైతులు వేసవి కాలంలో పండించే పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందక, పంటలు ఎండి పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరో వైపు ఎండల తీవ్రత వల్ల భూగర్భ జలాలు అడగంతున్నాయి.చెరువులోని మట్టిలో పంటలకు ఉపయోగ పడే ఎన్నో పోషకాలతొ ఉంటుంది .ఇలాంటి మట్టిని చెరువులో పూడిక తీసి పంటపొలాల్లో వేసుకోవడం వల్ల ఇటు భూ సారం పెరుగుతుంది. దీంతో రైతుకు ఎరువుల వేసే పని, ఆర్థిక భారం తగ్గుతుంది.చెరువులో నీటిసామమర్థ్యంపెరుగడంతోపాటు భూగర్భ జలాలుపెరిగేఆస్కారంఉంటుందనిప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైన అధికారులు చొరవ తీసుకొని వర్షా కాలం రాక ముందే చెరువుపూడిక తీయిస్తే బాగునుటుందని ప్రజలు కోరుకుంటున్నారు.





# మతోన్మాద బీజేపీని గద్దె దించాలి.మంత్రి సీతక్క పిలుపు

**- త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబానిది- మంత్రి - జిల్లాకేంద్రంలో బూత్ లెవెల్ ఏజెంట్లు కోఆర్డినేటర్ల సమావేశం - ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

**ఆదిలాబాద్ ఎప్రిల్ 08 సూర్య మేజర్ న్యూస్,**

దేహాలు ముక్కలయినా ..దేశం కోసం పని చేసింది ఇందిరా గాంధీ కుటుంబమని, మన భవిష్యత్ కోసం తాపత్రయ పడుతున్న వారికి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీని అందలమెక్కించాలని, మతోన్మాద బీజేపీని గద్దె దించాలని.ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి ,జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఏజెంట్లు కోఆర్డినేటర్ల సమావేశంలో,ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడారు,మనందరి భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు.జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఇక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అన్ని పెండింగ్ పనులను పూర్తి చేసి జిల్లాను అభివృద్ధిలో రాష్ట్ర పటంలో అగ్రభాగాన నిలుపుతామన్నారు.

### బీజేపీ ప్రభుత్వం పై ఫైర్.

మతాల గురించి తప్ప ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కేంద్రంలో ఉన్న బీజేపి ప్రభుత్వానికి లేదని ఆమె విమర్శించారు. ప్రధాని మోదీ మన ఆదిలాబాద్ కు వచ్చి ఏమిచ్చారని ప్రశ్నించారు. ఇక్కడ ఉన్న సమస్యలపై మాట్లాడకుండా ప్రతిపక్షాల విమర్శలకే తన సమయం కేటాయించారన్నారు. మూత పడ్డ సిసిఐ పరిశ్రమ ఊసే ఎత్తలేదన్నారు. రైల్వే లైన్ పై మాట మాత్రం భరోసా ఇవ్వలేదన్నారు. ఈ పదేళ్లు గద్దెనెక్కి ప్రజల పై అనేక ట్యాక్సులు మాత్రం వేసిందని ఎద్దేవా చేసారు. విద్య , బట్టల మీద 12 శాతం టాక్సీ వేసిందన్నారు.గ్యాస్ ధర పెంచిన బీజేపీ సామాన్య ప్రజల నడ్డివిరిచింది: ఆఖరుకు సచ్చిన శవాలకు సైతం బీజేపి ప్రభుత్వం టాక్సీ వసూలు చేసిందన్నారు. గ్యాస్ ధర పెంచి సామాన్యుల పై పెను భారం మోపిందన్నారు. పేదలను మరింత పేదలుగా తయారు చేసిందని ఆరోపించారు. బిజెపికి జంతువుల మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు..ప్రజలు తలచుకుంటే తలరాత మారుస్తారని అన్నారు.ప్రజలు తల్చుకుంటే ఎవ్వరిని ఎక్కడ కూర్చో బెట్టాలో అక్కడ కూర్చోబెడతారన్నారు. రాష్ట్రంలో అది రుజువయ్యిందన్నారు.బీ ఆర్ ఎస్ ను ఓట్ల తో పక్కన పెట్టిన వారు ,ఈ ఎన్నికలలో బీజెపిని కూడా పక్కన పెడతారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ మం రాజకీయాలు చేడం తప్ప పేదల ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులలోనే ఐదు అమలు చేసి గ్యారంటిలకే గ్యారంటీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిజేపి కి ఓటు వేస్తే రాష్ట్రాన్ని మన భవిష్యత్ ను మనమే నాశనం చేసుకున్నవారమవుతామన్నారు. పదేళ్లు బీజేపీకి అధికారమిచ్చారు ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశమివ్వాలని కోరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామన్నారు.

### సుగుణను గెలిపిద్దాం.

ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్ధి ఆత్రం సుగుణ ను గెలిపించుకోవలసిన బాధ్యత మన ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే..ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా మన్నారు. గ్రామ గ్రామానికి నిధులు ఇప్పించే బాధ్యత తనదే అన్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి లోక్ సభకు పంపిస్తే మన సమస్యలపై తన గళాన్ని వినిపిస్తుందన్నారు. అందుకే మన ముందున్న లక్షం ఒక్కటేనని అది



సుగుణను గెలిపించడమే అన్నారు.నాయకులు ,కార్యకర్తలు అంతా కార్యోన్ముఖులై లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేసారు.

### అద్భుతమైన మెజార్టీ కోసం పాటుపడాలి - కంది శ్రీనివాసరెడ్డి,ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరేయాలని ఆ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆయన అధ్యక్షతన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డనేటర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పార్లమెంట్ ఇన్‌చార్జి ధనసరి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతి బూత్ లెవెల్‌లో ఆశించి స్థాయిలో అత్యధిక మెజార్టీ సాధించాలని కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం డైరెక్టన్‌లో నడుస్తూ ప్రచారం చేపట్టాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని పేర్కొన్నారు. నాయకులు,కార్యకర్తలందరూ విస్తృత ప్రచారం చేయాలన్నారు.

### బేషజాలు లేకుండా ఇంటింటికీ తిరగాలి - వెడ్మ బొజ్జు,ఖానాపూర్ ఎమ్మెల్యే

ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డినేటర్లు క్లస్టర్ వారీగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రతిపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలు ఓటర్లకు వివరించి చైతన్య



పర్చాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణంలోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డినేటర్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. మండల, జిల్లాస్థాయి ఏ లీడరైనా పక్కా ప్రణాళికతో ముందుకుసాగాలన్నారు. అంతేగానీ గొప్పలకు పోయి ఇష్టారీతిన వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గడపకు..ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. మండలాలను విభజించి ప్రచారం చేస్తేనే ఫలితం ఉంటుందని, వీలైనంత ఎక్కువగా ఓటర్లను కలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని సూచించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ అవలంభిస్తున్న విధానాలను ఎండగడుతూనే మాయమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్న ఆ పార్టీలకు తగినరీతిలో బుద్ధి చెప్పే విధంగా ఓటర్లను జాగృతం చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి బేషజాలకు పోకుండా కలిసికట్టుగా ముందుకెళ్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఆ దిశగా అందరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆదివాసీ బిడ్డను గెలిపించుకోవాల్సి బాధ్యత మీదే - ఆత్రం సుగుణ, ఎంపీ అభ్యర్థి

ఆదివాసీ బిడ్డనైన తనను గెలుపించుకోవాల్సిన బాధ్యత మీదేనని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. 75 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆదివాసీ మహిళకు టికెట్ వచ్చిందని, అది తనకే దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తన బలం, బలగం, శక్తి అంతా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలేనని అన్నారు. భావిభారత ప్రధానిని చేయడమే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పార్లమెంట్ అభ్యర్థినైన తనను గెలిపించుకుని అధిష్టానానికి బహుమతిగా ఇవ్వాలన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించి చట్టసభకు పంపాలన్నారు. ప్రజల గొంతుకగా ఈ ప్రాంత సమస్యలపై తన వాణి వినిపిస్తానన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. ప్రజల మనిషిగా మీరో ఒకరిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, తోడునీడై అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. ఆదివాసీ బిడ్డగా తనను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తానన్న నమ్మకం, విశ్వాసం ధృడంగా ఉందని తెలిపారు. అందరూ కంకణబద్ధులై కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా కష్టపడాలని కోరారు.

### కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి - ఆడే గజేందర్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని, అప్పుడే అభ్యర్థి గెలుపు సాధ్యమవుతుందని బోథ్ నియోజవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. పట్టణంలోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డనేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వేదికంగాబీజేపీ ముందువరుసలో దూసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని, అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం ఆ పార్టీకి కౌంటర్ ఇచ్చే విధంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన గ్యారంటీల అమలుతో పాటు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజా పాలనను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, కో ఆర్డినేటర్లు తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఆదిలాబాద్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు , టిపీసీసీ కార్యదర్శి సత్తు మల్లేష్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ,ఆదిలాబాద్ , బోథ్ నియోజక వర్గాల ఇంఛార్జిలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్, అనిల్ ,బూత్ ఏజెంట్లు , కోఆర్డినేటర్లకు శిక్షణ నిచ్చేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన పార్టీ ప్రముఖులు , జిల్లా ముఖ్యనాయకులు ఆదిలాబాద్ ,బోథ్ , ఖానాపూర్ నియోజక వర్గాల బూత్ ఏజెంట్లు , కో-ఆర్డినేటర్లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి కి ఆర్థిక సహాయం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా మాదారం కు చెందిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి కి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్,మంచిర్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ యూనియన్ వారు సంయుక్తంగా క్రీడాకారిణికి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు 15వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరాకి అంతరాయం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 8,సూర్యా మేజర్ న్యూస్:**



మంచిర్యాల పట్టణంలో బుధవారం మంచి నీటి సరఫరా కు అంతరాయం ఉంటుందని మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మంచిర్యాల వరకు వచ్చే మెయిన్ పైప్ లైన్ కు మరమ్మతులు,ఈఎల్ఎస్ఆర్ శుభ్రసరచడం ఉన్నందున పట్టణంలోని 36వార్డులకు మంచి నీటి సరఫరా కు అంతరాయం ఉంటుందని తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు కృషి చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలు-2024 జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా సెక్టార్ అధికారులు ఎన్నికల సంబంధిత విభాగాల అధికారుల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ శాసనసభ నియోజకవర్గాలలో నియమించిన సెక్టార్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కార్యాచరణ విడుదల అయిన తేదీ నుండి విధులు కేటాయించబడిన అధికారులు ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఈ క్రమంలో ఎన్నికలలో పోలింగ్ ప్రక్రియ ముగింపు వరకు సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని అన్నారు. సెక్టార్ అధికారులు తమకు అందించిన హ్యాండ్ బుక్ లో పొందుపరిచిన ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రంలో చేయవలసిన ఏర్పాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంప్, త్రాగునీరు, షామియాన, మూత్రశాలలు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, ఎన్నికల సిబ్బందికి, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు అవసరమైన ఫర్నిచర్ సమకూర్చడంతో పాటు పోలింగ్ కేంద్రానికి రహదారి / అంతర్గత రహదారుల ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రత ఉన్నందున ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, దివ్యాంగ ఓటర్లను తరలించేందుకు వీల్ చైర్లు ఉంచాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు పోలింగ్ సిబ్బందిని



సురక్షితంగా తరలించాలని, పోలింగ్ రోజున ఓటింగ్ ప్రారంభానికి ముందే మాకు పోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి 2 గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని సహాయ ఎన్నికల అధికారులకు తెలియపరచాలని అన్నారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే సంబంధిత అధికారుల సమన్వయంతో తమ వద్ద అదనంగా ఉన్న బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి. వి. ప్యాట్లను వినియోగించి సమస్యను తక్షణమే పరిష్కరించి పోలింగ్ ప్రక్రియ కొనసాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు, ఇతర వివరాలపై నివేదిక అందించాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు, తహసిల్దార్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ న్యాయవాది అజయ్ జోందళే



**గుడిహత్నూర్: ఏప్రిల్ 8 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది అజయ్ జోందళే మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని రత్న గార్డెన్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన న్యాయవాదిని మంత్రి సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా న్యాయవాది అజయ్ జోందళే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద , మధ్యతరగతి, ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. పేద,బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి




**జైనూర్ ఏప్రిల్08 సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను వినియోగించుకోవాలని వైద్య అధికారులు జితేందర్ రెడ్డి ,రాజు లు అన్నారు. సోమవారం మండలంలోని జైనూర్, ఉషేగావ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 49 మంది రోగులకు కుష్టి వ్యాధి నిర్ధారణ స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్ధారణ స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశాల మేరకు ఈ శిబిరాల నిర్వహించడం జరిగిందని తెలిపారు. వైద్య ఉద్యోగులు గ్రామాల్లో కుష్టు వ్యాధి నిర్ధారణ పై దృష్టి సారించాలని ఎవరికైనా లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించాలని కోరారు.

## మత సామరస్యానికి ప్రతీకగ ఇఫ్తార్ విందు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరులకోసం ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు, ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని,బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ముస్లింల సంక్షేమం కోసం కృషి చేసిందని అన్నారు.ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని పేదలకు ఉచితంగా బట్టలు,విందు ఏర్పాటు చేశామని,మైనార్టీ రెసిడెన్షియల్ ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థి పై ఒక లక్ష రూపాయలు వరకు ఖర్చు పెట్టిన ప్రభుత్వం దేశంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. షాది ముబారక్ ద్వారా రూ.100116 అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మైనార్టీనాయకులు,మతపెద్దలు,సోదరులు పాల్గొన్నారు.






## రాబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**జైనూర్ ఏప్రిల్08 సూర్య మేజర్ న్యూస్**

కుమురంబీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె. సురేష్ కుమార్ అదేశాల మేరకు, ఆసిఫాబాద్ డీఎస్పీ , జైనూర్ సిఐ సూచనల మేరకు , సిర్పూర్ -యూ ఎస్ఐ మండలంలోని పెద్ద నేత్నూర్, చిన్న నేత్నూర్,మహాగావ్ గ్రామాలలో సిఆర్పిఫ్ కేంద్రబలగాలలు సందర్శించి మన తెలంగాణలో మే 13 తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా జరుపుకోవాలని,ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి అని తెలిపినారు. ఉదయం 6 గంటలు సిర్పూర్-యూ మండలంలోని పెద్ద నేత్నూర్,చిన్న నేత్నూర్, మహాగావ్ గ్రామాలలో సిర్పూర్ -యూ సిఐ మాధవ్ ,సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ బద్రి ప్రసాద్ ,సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలతో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి అని, ఎలాంటి అవాంఛనీయమైనా సంఘటలకు జరగకుండా ఉండాలి అని అన్నారు. ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి,ప్రచారం సమయంలో ఎలాంటి గ్రూప్ తగాదాలు,గొడవలు,అల్లరులు పెట్టుకోవద్దు అని సూచించారు, ఎలక్షన్ రోజు ఎలాంటి ప్రచారాలు నిర్వహించకుండా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలి అని అన్నారు, అనంతరం సిర్పూర్ -యూ సిఐ మాధవ్ మరియు 40 మంది సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలు, స్థానికి పోలీసు లతో కలిసి కవాతు నిర్వహించి ప్రజలకు మేమున్నాం అనే ధైర్యంను, భరోసాను కల్పించారు.



## పనులను పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్, గులాబ్ సింగ్

**జైనూర్ ఏప్రిల్08 సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం పిఐఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ పరిశీలించారు. ఈ పనుల్లో ముస్లిం చెందిన కూలీలు ఉండడంతో వారికి రంజాన్ సందర్భంగా ఉపవాసాల వల్ల పనులు చేయడంతో వారికి టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్ పండ్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ పనుల కొలతల ప్రకారం పనులు చేయాలని టి ఏ కూలీలకు సూచించారు. ఉదయం పూట పనులు చేయాలని ఎండల తీవ్రత తీవ్రత అధికంగా ఉండడంతో నీటి సౌకర్యం లాంటి కల్పిస్తామని అన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 09 ఏప్రిల్ 2024

### వేసవికాలం పూర్తయ్యే వరకు

## ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా

**- జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి**



**జైనూర్ ఏప్రిల్08 సూర్య మేజర్ న్యూస్**

వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని జైనూర్ మండలం శివ



నూర్, దుబ్బగూడ గ్రామపంచాయతీలలో పర్యటించి త్రాగునీటి సరఫరా చర్యలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. మిషన్ భగీరథ పథకం ద్వారా జిల్లాలోని ప్రతి ఇంటికి వేసవికాలం పూర్తయ్యే వరకు త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జైనూర్, సిర్పూర్, లింగాపూర్ మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఏ. ఈ.లు,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వేసవి త్రాగునీటి ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నిరంతరంగా నీరు సరఫరా చేసేందుకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని, నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. ఓ.హెచ్.ఎస్.ఆర్. ట్యాంకులు, వవర్‌బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు మిషన్ భగీరథ, బోర్‌వెల్‌ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలను గుర్తించి ప్రత్యామ్నాయ మార్గాలు, నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని, స్థానిక నీటి వనరులను గుర్తించి నీటిని పరీక్షించి తాగేందుకు అనువుగా ఉండే వాటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పైప్‌లైన్ల లీకేజీ సమస్యలు, బోర్‌వెల్‌ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పైన అవగాహన సదస్సు



**జైనూర్ ఏప్రిల్08 సూర్య మేజర్ న్యూస్**

బాలికలు మహిళల రక్షణ కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్ షీ టీం ఇంచార్జ్ సునీత పాఠశాల విద్యార్థినులతో అన్నారు.జిల్లా ఎస్పీ కే .సురేష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల మోడీ గ్రామము కెరమెరి మండల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు హింస , ఈవ్‌టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, యాజమాన్యం షీ టీం సభ్యులు, శ్రీలత స్వప్న మరియు ఇతరులు పాల్గొన్నారు.

### రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు- జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,08, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో 2023-24 రబీ సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతుల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని




జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో వరిధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. కంట్రోల్ రూమ్లో రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నుండి వచ్చే ఫిర్యాదులను రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సహకార శాఖ, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థ, రైస్ మిల్లర్ల సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని, రైస్మిల్లర్లు తమ మిల్లుల వద్ద కంట్రోల్ రూమ్ వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఉదయం 8 గం.ల నుండి రాత్రి 9 గం.ల వరకు అందుబాటులో ఉంటుందని, ఫిర్యాదులు, వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం.6303928682లో సంప్రదించవచ్చని తెలిపారు.

## మాతా,శిశు ఆసుపత్రి

## ఐబి కి తరలింపు కు పనులు ప్రారంభం

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల ఐబీ స్థలంలో మాతా,శిశు ఆసుపత్రి నిర్మాణంకు అడుగులు ముందుకు పడ్డాయి.గోదావరి తీరాన మాతా శిశు ఆసుపత్రి అనువుగా లేకపోవడం,గోదావరి బ్యాక్ వాటర్తో వర్షాకాలంలో మునిగి పోవడంతో ఐబీ స్థలంలో మాతా,శిశు ఆసుపత్రి నిర్మించాలని శాసనసభ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంకల్పించారు. అనుకున్నట్లుగానే సోమవారం ఎస్ఎస్ఐపి సిపిఎల్ సీనియర్ ఇంజినీర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో అధికారుల



బృందం సర్వే కోసం మంచిర్యాల కు వచ్చి ప్రేమ్ సాగర్ రావును కలువగా ఆయనతో పాటు అధికారులు ఐబీ స్థలంకు చేరుకున్నారు.నవీన పద్దతుల్లో భావి తరాలకు అనువుగా సకల సౌకర్యాలతో కూడిన మాతా శిశు ఆసుపత్రి భవనం నిర్మించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు ఆదేశించారు.ఆర్డీఓ, రహదారులు,భవనాలు శాఖ,గెస్ట్ హౌస్ మరోచోటుకు తరలించి ఆభవనాలు ఆసుపత్రి నిర్మాణంకు స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,అప్పటి అధికారులు అనాలోచిత నిర్ణయం తో ఐబీ స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణం చేపట్టారు.ప్రేమ్ సాగర్ రావు ఎన్నికల ముందే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మార్కెట్ నిర్మాణ దశలో ఉన్న వాటిని కూల్చివేసి ఆ స్థలంలో మాత,శిశు ఆసుపత్రిని నిర్మిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఇచ్చిన విధంగానే మార్కెట్ నిర్మాణం లో భవనాన్ని కూల్చి వేసి ఆస్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మించాలని ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

### క్రికెట్ క్రీడాకారులకు

### బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పట్ పటి తాండ గ్రామంలో క్రికెట్ లీగ్ పోటీలు సోమవారం ముగియడంతో పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బహుమతులు అందజేశారు. క్రీడాకారుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు మనో ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సెల్ ఫోన్లను పక్కనపెట్టి చదువు తో పాటు క్రీడలు ఆడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో నిషేధిత మత్తు పదార్థాలు నియంత్రణకు కఠిన చర్యలు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర మల్టి జోన్ 1 ఐజి రంగనాథ్ సోమవారం నిర్వహించిన, వీడియో కాన్ఫరెన్స్‌లో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఐజి ప్రధానంగా జిల్లాలో గాంజాయ్ ఇతర నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్నటువంటి చర్యలను పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నమోదైన గంజాయి కేసులను వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు.గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాల మొక్కల పెంపకం, రవాణా చేయడం స్వీకరించడం చేసే వారి పైన ప్రత్యేక నిఘా పెట్టాలని తెలియజేశారు.ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులకు తెలియజేశారు.నిషేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబరచాలని తెలియజేశారు.మత్తు పదార్థాలను రవాణా చేసిన లేదా స్వీకరించిన వారిపైన కఠిన చర్యలు విధింపబడతాయి అని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రభాకర్ రావు రావు , ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య,కాగజ్ నగర్ డిఎస్పీ కరుణాకర్, సి.ఐ లు, ఆర్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రతి ఒక కార్యకర్త సైనికుడిలా గెలుపుకి కృషి చేయాలి

**- బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్**




**ఇంద్రవెల్లి,08ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పువ్వు గుర్తుకే ఓటు వేసి మూడవసారి నరేంద్ర మోడీనే దేశ ప్రధానమంత్రి చేయాలని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. సోమవారం మండలంలోని కాంగ్రే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో బిజెపి అభ్యర్థి గోడం నగేష్ తోపాటు ఎమ్మెల్యే పాయల శంకర్ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల బిఆర్ఎస్ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు , నాయకులు బిజెపి పార్టీలో చేరారు.వారిని ఎంపీ అభ్యర్థి నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్ బిజెపి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 శాతం మంది నరేంద్ర మోడీనే దేశ ప్రధానమంత్రి ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇంద్రవెల్లి నుండి బిజెపికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపు కోసం కష్టపడాలని సూచించారు. తనకు నమ్మి టికెట్ కల్పించిన బిజెపి అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, జడ్పిటిసి అర్క పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షులు సిడం భీంరావ్, మండల అధ్యక్షులు రాజలింగు, మండల ప్రధాన కార్యదర్శి రాథోడ్ భీంరావ్, మాజీ ఏఎంసి చైర్మన్ దిలీప్ మోరే, మాజీ ఉప సర్పంచ్ రాధిక రాథోడ్, రాజవర్ధన్, పెందుర్ గణేష్, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు భారతీయ సాంప్రదాయాలకు,సంస్కృతికి ప్రతీకలు

**భైంసా,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో ముందస్తుగా తెలుగువారి నూతన సంవత్సరం (క్రోధి నామ సంవత్సరం) ఉగాది ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు శ్రీరాముల గంగాధర్ మాట్లాడుతూ పండుగలు భారతీయ సంస్కృతిలో భాగమని,సంస్కృతి,సాంప్రదాయాలు భారతదేశం పుట్టినిల్లని,ఈ వారసత్వ సంపదను భావితరాలకు అందించాలని కోరారు.ఆంగ్ల మాధ్యమమైన సంస్కృతి భారతీయం కావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి షడ్రుచుల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ సెంటర్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్**

**ఆసిఫాబాదు,08ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్. ఇంజనీరింగ్ అగ్రికల్చర్ తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ కళాశాలలు మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలో ప్రవేశానికి నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షలకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డివిజనల్ రీసెర్చ్ సెంటర్ కాగజ్నగర్ నందు నిర్వహిస్తున్న సెంటర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సేవని రీతిలో ఉచిత




కోచింగ్ సెంటర్ సేవలు అందిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులు వారి సేవలను వినియోగించుకొని అత్యున్నత స్థానాలను చేరాలని విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశించుకోవడానికి అవసరమైన మెలుకవలు నేర్పడానికి ప్రత్యేక నిపుణులతో శిక్షణను ఏర్పరుస్తామని అన్నారు. పాలిసెట్ అప్లికేషన్ చివరి తేదీ 22 ఏప్రిల్ 2024 అని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ కళాశాల ప్రవేశ పరీక్షను చివరి తేదీ 12 ఏప్రిల్ 2024 అని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకొని ఉచిత కోచింగ్ కు హాజరుకావాలని పేర్కొన్నారు.ప్రస్తుతము బాలికలు 90 మంది బాలురు 42 మంది మొత్తము 132 మంది పాల్గొన్నారు.కోఆర్డినేటర్ కటుకం మధుకర్, కో కన్వీనర్ గడ్డం బిక్షపతి,విషయ నిపుణులు దుర్గం మోహన్, సాబీర్ అహ్మద్, వెంకట కిషన్ రావు, మామిడాల తిరుపతయ్య, శాంతి కుమార్, శ్యాంసుందర్, శాంతి కుమారి, మామిడాల శ్రీశైలం, శ్యాంసుందర్, త్రివేణి , వ్యవహరిస్తున్నారు,

## శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు



**భైంసా,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పులే నగర్ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఉగాది పచ్చడిని తయారుచేసి వాటి విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఆరు రుచుల కలయికతో తయారుచేసే ఉగాది పచ్చడి



తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం అని అన్నారు.అలాగే తీపి,కారం,పులుపు,వగరు,చేదు, ఉప్పు అనే షడ్రుచుల కలయిక జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలు,మంచి, చెడుల గురించి వివరిస్తుందని అన్నారు.ఉగాదిలో "ఉగ" అనగా నక్షత్ర గమనం - జన్మ - ఆయుష్షు అని అర్థాలు అని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంగ్లీష్ మీడియం అకాడమిక్ ఇన్చార్జి సట్ల పోతన్న, పాఠశాల ఆచార్యులు కె.సంగీత,శిరోమణి,రమ్య,మీన, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గనులపై బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని నస్పూర్ మున్సిపాలిటీలో గల శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఆర్ పి 1 & ఎస్ ఆర్ పి 3 గనుల పై మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు ,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి గా గెల్పించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన నాయకులు విజిత్ రావు, నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య, పట్టణ కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గరిసె రామస్వామి ,కౌన్సిలర్ వంగ తిరుపతి, టీబీజీకేఎస్ నాయకులు పెట్టం లక్ష్మణ్, పానుగంటి సత్తయ్య, మాజీ ఎంపిటిసి గుమ్మడి శ్రీనివాస్, గుంట జగ్గయ్య,జనార్దన్, రఫీ ఖాన్, రవి గౌడ్, బిరుదు శ్రీనివాస్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి పరామర్శ



**బెజ్జూర్, ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని నాగుల్వాయి గ్రామానికి చెందిన సెండె నిలయ్య ఈ నెల 6వ తేదీన మృతి చెందడంతో సోమవారం ఎమ్మెల్సీ దండే విఠల్ వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం నిలయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పంద్రం పుష్పలత,నాయకులు సోయం చిన్నయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరెంట్ కష్టాలు

**కడెం,ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ ప్రజా పాలనలో కరెంట్ కష్టాలు తప్పడం లేదని కడెం మండలంలోని లింగాపూర్ గ్రామ యువకులు అన్నారు. సోమవారం రోజున లింగాపూర్ గ్రామం లో కరెంట్ సమస్య గురించి యువకులు అందరు కలిసి నిరసన వ్యక్తం చేసారు. గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియడం లేదన్నారు. ఒకటి రెండు రోజుల్లో విద్యుత్ సమస్య పరిష్కరించకపోతే విద్యుత్ ఉపకేంద్రం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కసుల రాజేశ్వర్, రెంటం రాజేశ్వర్, కల్లకుంట్ల నరేష్, గాద్దు మనోజ్, లక్ష్మణ్, రాజేందర్, ముత్తేనేని రమేష్, కమ్మల స్వామి, సోమ లక్ష్మణ్ , శాంతన్, శేఖర్,సుబ్బు, శివ, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సమయంలో రక్తదానం చేసి సహాయపడండి -బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ దొడ్లోల్ల సురేష్




**భైంసా,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ నందు జ్యోతి(26) అనే పేషెంట్ కు అపెండిక్స్ ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది. వెంటనే పేషంట్ అన్నయ్య పోతన్న రక్తనిధి కేంద్రానికి వచ్చి బి పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది యువకుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది గోపి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్ నూతన ఎస్సైకి ఘనంగా సన్మానం




**కుబీర్,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రవీందర్‌ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సావ పండరి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఎస్సై కి శాంతి భద్రతలకు సంబంధించి మండల ప్రజల తరపున సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామస్తులు ఆల్కె పోతన్న,ఏ. దత్తాత్రి,దుగ్గే సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ స్థాయి మీటింగ్ లో పాల్గొన్న మండల నాయకులు

**కడెం,ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమ వారం రోజున నిర్మల్ జిల్లా బూత్ స్థాయి సమావేశానికి కడెం మండల నాయకులు తరలి వెళ్లి , హాజరయ్యారు. మీటింగ్ అనంతరం ఆదిలాబాద్ జిల్లా ఎంపీ అభ్యర్థి సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిసి, గెలుపే లక్ష్యంగా పనిచేస్తు, కాంగ్రెస్ గెలుపు కోసం బూత్ కమిటీలు నిర్వహించి ,అందరం కలిసికట్టుగా గెలుపు కోసం కార్యకర్తలు అందరం కష్టపడి, గ్రామ గ్రామాన తిరిగి సుగుణక్కను గెలిపిస్తమన్నరు. ఈ కార్యక్రమంలో కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్, ముస్కు రాజు, రాజేశ్వర్, భూషణ్, రమేష్, వహాబ్, ఎంపీటీసీ భూమన్న ,దుర్గం రాజేష్, సుమన్, బొంగు గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం


లింబాద్రి( ఫైల్ ఫోటో )

**కడెం,ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్ :**
ఇంటి నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యం అయిన ఘటన కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్ గ్రామానికి చెందిన కైరం నర్సయ్య కుమారుడు అయిన కైరం లింబద్రీ గత బుదవారం పని మీద బయటకు వెళ్ళొస్తా అని చెప్పి వెళ్లిన అతడు ఇంటికి తిరిగి రాలేదు. అతని కోసం వారి కుటుంబ సభ్యులు వెతికినా ఎక్కడ దొరకకపోయే సరికి సోమవారం రోజున పోలీస్ స్టేషన్ లో లింబాద్రి తల్లి అయిన కైరం లక్ష్మీ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు కడెం పోలీస్ స్టేషన్‌ను కానీ లేదా వారి కుటుంబ సభ్యులను కానీ సంప్రదించాలని అన్నారు.

## ప్రమాదవశాత్తూ మహిళా మృతి



**కడెం,ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్ :**
విద్యుత్ మోటార్ ఆఫ్ చేస్తున్న క్రమంలో కాలుజారి బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటన సోమవారం కడెం మండలంలో చోటుచేసుకుంది. కడెం పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కడెం మండలంలోని పెద్దూరు తండా గ్రామానికి చెందిన హపావత్ నీల అనే మహిళ సోమవారం రోజు వారి పొలం వద్ద పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి విద్యుత్ మోటార్ ఆఫ్ చేస్తున్న క్రమంలో కాలుజారి పక్కనే ఉన్న బావిలో పడటంతో నీల అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న కడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నీల మృతి చెందడంతో తాండా గ్రామంలో ఒక్కసారిగ విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**కడెం,ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్ :**
ఉపాధి హామీ కూలీలకు పని ప్రాంతంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని అదే విధంగా టెంటు వేయాలని పంచాయతీ కార్యదర్శులకు డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సూచించారు. సోమవారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండలంలోని బెల్లాల్ కన్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న కమ్యూనిటీ ఫిష్ ఫాండ్ ఫీడర్ కాలువ పనులను డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వేసవికాలంలో ఉదయం 7 గంటలకు ఉపాధి హామీ పనులకు రావాలని త్రాగునీరు తెచ్చుకోవాలన్నారు. లేబర్ ఉన్న ప్రాంతంలో నీరు టెంట్ తప్పకుండా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏపీఓ జయదేవ్, ఈ జి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వాంకిడి టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద రూ.69 వేలు పట్టివేత



**వాంకిడి,ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్,**
మండలంలోని ఇందాని ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం సాయంత్రం 4: 30 గంటలకు వాహనాలు తనిఖీలు చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 69 వేలు నగదును పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర లోని జీవితికి చెందిన శేవలే చంద్రకాంత్ బులేరో పిక్ అప్ వాహనంలో ఆసిఫాబాద్ వైపు నుండి మహారాష్ట్ర జీవితి వెళ్తుండగా అతని వద్ద నుంచి రూ. 69 వేలు పట్టుకున్నామన్నారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసి ఎస్.ఎస్.టి టీం కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ పెద్దయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. పట్టణ పరిధిలోని ప్రభుత్వ అసైన్డ్ భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ కట్టడాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిటిఎఫ్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్ తహసిల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. పట్టణ పరిధిలోని నస్పూర్ శివారు 64 సర్వే నెంబర్ అసైన్డ్ భూములో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని డిటిఎఫ్ టీం సభ్యులు సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డిటిహెచ్ సభ్యులు మాట్లాడుతూ, అనుమతి లేకుండా ఎటువంటి అక్రమ నిర్మాణం చేపట్టరాదని ఎవరైనా ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేస్తే తెలంగాణ మున్సిపల్ చట్టం – 2019 ద్వారా తగు చర్యలు తీసుకొనబడతాయని చెప్పడం జరిగినది.

### మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాట్లు

**నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**
మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు పురపాలక సంఘం అధికారులు ముందుకు వచ్చారు. నిర్మల్ జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతుంటే మరోపక్క పట్టణంలో సంచరించే మూగజీవాలకు తాగునీరు అందక దాహంతో ఇబ్బంది పడుతున్నాయి. దీన్ని గ్రహించిన మున్సిపల్ అధికారులు నీటి తొట్టెలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. పశువులు సంచరించే ప్రదేశాల్లో త్వరలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



## ఆర్టీసీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్ షెల్టర్లు ఏర్పాటు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

ఎండలు మండిపోతున్నాయి.ప్రయాణికుల క కొరకు నిలువ నీడ లేదు, గతములో ఉన్న బస్ షెల్టర్ మున్సిపాలిటీ రోడ్ వెడల్పులో తొలగించారు. మున్సిపాలిటీ వారికి ఎన్నో సార్లు విన్నవించినా కూడా స్పందన రాలేదు. నిర్మల్ డిపో పరిధి లోని మంచిర్యాల ఎక్స్ రోడ్ శివాజీ చౌక్ నిజామాబాదు వైపు మరియు ఖానాపూర్‌లో ఎన్. టి .ఆర్.చౌక్ ఐ.బి.దగ్గర ప్రయాణికుల కొరకు తాత్కాలిక బస్ షెల్టర్ ను ఏర్పాటు చేసినట్లు డిపొమేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు.ప్రయాణికులు నిర్మల్ శివాజీ చౌక్ నుండి నిజామాబాదు వెళ్లే రూట్ వారు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకువాలని, అలాగే ఖానాపూర్ నుండి నిర్మల్, మంచిర్యాల వెల్లువారు ఖానాపూర్ ఐ.బి. దగ్గర ఉన్న తాత్కాలిక బస్ షెల్టర్ ను ఉపయోగించుకోవాలని డిపొమేనేజర్ తెలిపారు. ఈ ప్రయాణికుల ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేసిన షెడ్డులో సైకిల్ మోటర్లు కాని ఎలాంటి మోటార్ వాహనాలు పెట్టరాదని, వాహనాలు పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దని డిపో మేనేజర్ తెలిపారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్



**నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని 33 వ వార్డు ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలకు ఇబ్బంది కలగడంతో నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్ గంధ్రత్ ఈశ్వర క్కు కాలనీవాసులు సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ తక్షణమే స్పందించి కాలనీని సందర్శించారు. డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. కాలనీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన మున్సిపల్ అధికారులకు తెలపాలని సూచించారు.

## షీ టీం సేవలపై విద్యార్థులకు అవగాహన

**నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ గురుకుల పాఠశాలలో షీ టీం సిబ్బంది విద్యార్థులు, మహిళల రక్షణ పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. భరోసా కేంద్రం, షీ టీం పని తీరుపై వివరించారు. ఆపదలో డయల్ 100, షీ టీమ్ 8712659550 నెంబర్లను సంప్రదించాలని అన్నారు. సైబర్ క్రైమ్ కు గురైతే తక్షణమే 1930 లేదా 100కి షీ టీమ్ పోలీసులను సంప్రదించాలన్నారు. రమాదేవి, రాధిక, మహిళా హొంగార్డు రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.




## బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల నివాసంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 12వ తేదీన జరిగే పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం కోసం మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసే బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకి భారీ మెజారిటీ ఇవ్వాలన్నారు, అన్ని మండలాల నుండి ప్రజలను ఏకతాటిపై తెచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల జరిగే న్యాయం గురించి అలాగే ఆరు



గ్యారెంటీలో అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రత్నం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 'బజార్ ఏరియాలో చలివేంద్రం ఏర్పాటు చేయాలి'



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి బజార్ ఏరియాలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షం ప్రచార కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ. నిత్యం నియోజకవర్గ కేంద్రానికి పలు మండలాల నుండి ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారన్నారు. వేసవి కాలం సందర్భంగా మంచినీటికి ఇబ్బంది లేకుండా ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో ఆర్డీఓ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించిన తోటి ఉద్యోగులు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్.**

రామన్ కాలనీ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి ఉద్యోగి పాయం వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలనీ తోటి ఉద్యోగులు సోమవారం ఉదయం శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించడం జరిగింది, రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో ఫీట్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతికి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ప్రాజెక్టు మేనేజర్ సుధీర్, వెల్ఫేర్ ఆఫీసర్ వంశీ, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు ఆంజనేయులు, కార్మికులు మహిళా కార్మికులు కాంట్రాక్టు కార్మికులు పాల్గొనడం జరిగింది.



## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలి



**నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించకపోవడంతో పాఠశాలల్లో రేపటి నుంచి విధులు నిలిపివేస్తామన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని లేనిచో మండల కేంద్రంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధి హామీపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి



**వేమన పల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీపై సమీక్ష సమావేశం మండల ప్రత్యేక అధికారి ఉదయ్‌కుమార్ గ ఆధ్వర్యం లో సోమవారం సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండల ప్రత్యేక అధికారులకు మరియు పంచాయతీ కార్యదర్శిలకు,ఉపాధి సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా అన్ని గ్రామ పంచాయతీ లలో త్రాగు నీటి సరఫరా మరియు ప్రత్యామ్నాయ మార్గాల పై సమీక్ష నిర్వహించారు..అన్ని గ్రామ పంచాయతీ లలో నీటి సరఫరా సక్రమంగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉపాధి హామి పథకం క్రింద అందరు కూలీలకు ముమ్మరంగా పనులు కల్పించాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త లపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి ,ఎమ్మార్వో రమేష్ , ఎంపి ఓ శ్రీపతి బాపు ,వెటర్నిటీ డాక్టర్ అరుణ ,డిప్యూటీ తహసిల్దార్ కమల్ సింగ్ ,ఏపీవో సత్య ప్రసాద్ ,ఏ ఈ లు నరేష్ ,సాయి కుమార్ లు ,ఆసి మధుకర్ ,సాంకేతిక సహాయకులు ,పంచాయతీ కార్యదర్శి లు క్షేత్ర సహాయకులు ,కార్యాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పాదాచారులు

**నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవార్ పేట్ చౌరస్తాలో ఉన్నటువంటి డ్రైనేజీలో సోమవారం ఆవు దూడ పడిపోయింది. అటువైపుగా వెళ్తున్న స్థానికులు దూడను డ్రైనేజీలో చూసి అందులో నుంచి బయటకు తీశారు. స్వల్ప గాయాలతో దూడ బయటికి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులు అందులో పడి జరగరాని నష్టం జరిగితే ఎవరిది బాధ్యత అంటూ చర్చించుకున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీని మూసివేయాలని స్థానికులు కోరారు.



సూర్య www.suryaa.com
మంగళవారం 09 ఏప్రిల్ 2024

# అధికారం కోసం ఆరాటం తప్పా హామీల అమలుశూన్యం

- కాంగ్రెస్ పార్టీ అంటేనే ద్రోహానికి మారు పేరు
- మంచిర్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్08,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం ఆరాటమే తప్పా హామీల అమలుకు ఏమాత్రం చొరవ చూపడంలేదని మంచిర్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.సోమవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు ఒకవైపు నీటి కటకటతో అల్లాడుతుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఎన్నికలలో విజయం సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వంలోని మంత్రులు,ఎమ్మెల్యేలు పని చేస్తున్నారని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్‌తో వరి కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఏలాంటి ప్రకటన చేయలేదని అన్నారు.ఆరు హామీలతో అధికారాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు.ఓట్లు వేసిన ప్రజలను,రైతులను,నిరుద్యోగులను నిట్ట నిలువుగా ముంచుతున్నదని,మరో సారి మోసం చేయడానికి పార్లమెంటు ఎన్నికలలో సాధ్యంకాని హామీలతో ప్రజల ముందు వస్తున్నారని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ప్రజలలో బిఆర్ఎస్ పై తప్పుడు ప్రచారాలతో ఎన్నికలలో లబ్ది పొందాలను చూస్తున్నదని అన్నారు.కాళేశ్వరం పై చేసిన ప్రచారంతో ఉపయోగంలేదని మరోసారి లిక్కర్,ఫోన్ ట్యాపింగ్ అంటూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటే సంప్రదించండి

**క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ : మురళీకృష్ణ**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా కమిషనర్ డైరెక్టర్ పురపాలక శాఖ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం పట్టణ పరిధిలో త్రాగునీటి సరఫరా లో ఏదైనా ఇబ్బందులు లీకేజీ సమస్యలు ఉన్న యెడల క్యాతనపల్లి మున్సిపాలిటీ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. వసంత్ 8309960731, వర్క్ ఇన్స్పెక్టర్ ఈ. రాజశేఖర్ 8074138866, వాటర్ సప్లై సూపర్వైజర్ బంటు నారాయణ 9391640311, కావున ప్రజలు మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలియజేశారు.



# ఉత్తమ ప్రతిభ కనబరచిన సమీక్షా ఆర్ట్స్ అకాడమీ 20 మంది చిన్నారులకు అభినందన సభ

- అర్కె పి కి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ కూచిపూడి గురువు ఎండి మోహినుద్దీన్ కు గౌరవ డాక్టరేట్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్.**

మయూరి ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో భారతదేశ గౌరవ పురస్కారాలు 2024 అవార్డుల ప్రధానోత్సవం తెలంగాణ సారస్వత పరిషత్ కింగ్ కోటి హైదరాబాద్ లో నిర్వహించి ఈ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ కు చెందిన చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీకి చెందిన కూచిపూడి గురువు ఎండి మోహినుద్దీన్ కి యూనివర్సల్ తెలంగాణ ఓపెన్ యూనివర్సిటీ వారిచే హానరబుల్ డాక్టరేట్ ఏప్రిల్ 4వ తారీఖున ఇవ్వడం జరిగింది. దానితోపాటు కూచిపూడి డ్యాన్స్ మాస్టర్ డాక్టర్ మోహినొద్దీన్ ఆధ్వర్యంలో పలువురు చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఫోక్స్ కూచిపూడి డాన్సర్ ఎర్రవెల్లి మెర్సీరాణి సమీక్షా ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ గా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మయూరి ఆర్ట్స్ వారు 600 మందికి అప్లికేషన్స్ పంపగా 300 మంది ఎంపిక కాగా అందులో నుండి వారు 150 మందిని ఎంపిక చేయడం జరిగింది. అందులోనుండి థర్డ్ ప్లేస్ లో సమీక్ష యాడ్స్ అకాడమీ అనేది ఉండడం జరిగింది. ఈ సమీక్ష యాడ్స్ అకాడమీ వారికి మయూరి ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో భారతదేశ గౌరవ పురస్కారం అవార్డ్స్ అందుకోవడం జరిగింది 20 మంది చిన్నారులను మయూరి ఆర్ట్స్ వారు భారతదేశ గౌరవ పురస్కారం తో పాటు ప్రశంస పత్రాలను డైరెక్టర్ కో ఫౌండర్ బాలాజీ డి నాయక్. డాక్టర్ బింగి నరేందర్ గౌడ్ యూనివర్సల్ థియాలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ సెక్రెటరీ చేతుల మీదుగా అందజేసి చిన్నారులను అభినందించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ లో (తెలంగాణ సారస్వతి పరిషత్ హైదరాబాద్ నందు) ఉత్తమ ప్రతిభ కనబరచిన సమీక్షా ఆర్ట్స్ అకాడమీ 20 మంది చిన్నారులకు అభినందన సభ ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రామకృష్ణాపూర్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రాజశేఖర్, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షురాలు జాతీయ అధికార ప్రతినిధి భాగ్యలక్ష్మి, మంచిర్యాల సఖి లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక పీ ఆర్ టి యు టి ఎస్ గౌరాధ్యక్షురాలు సీనియర్ కళాకారుని శంకరి, ఆల్ఫాన్సా కన్వెర్ట్ హైస్కూల్ హెడ్ మిసెస్ బ్లెస్సి సిస్టర్, తెలంగాణ రాష్ట్ర డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్, . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అవార్డులు అనేది ఒక నిర్దిష్ట రంగంలో శ్రేష్ఠతకు గుర్తింపుగా గ్రహీతకు ఇవ్వబడినవని,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ అవార్డులను అందజేస్తారని తెలిపారు.భారతదేశంలో జాతీయ అవార్డును భారతదేశ ప్రభుత్వం వారి వయస్సు, కులం, వృత్తి, మతం మొదలైన వాటితో సంబంధం లేకుండా వివిధ రంగాలలో వారి అసాధారణమైన సేవ లేదా పనితీరు కోసం ప్రదానం చేస్తుందన్నారు. జాతీయ. అంతర్జాతీయ స్థాయిలలో కొన్ని అవార్డులు మాత్రమే అత్యంత ప్రజాదరణ పొందాయని, జీవితంలో ఒక్కసారైనా అవార్డు సాధించాలని చాలామంది కలలు కంటారన్నారు.ఈ అవార్డు సమీక్షా ఆర్ట్స్ అకాడమీ పిల్లలకు దక్కడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని సమీక్ష ఆర్ట్స్ అకాడమీకి చిన్నారులను అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సఖి లైన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ మంగ. సఖి వై సెక్రెటరీ సుమ తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**సోన్, ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కడ్తాల్ గ్రామ సమీపాన జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం సోన్ గ్రామానికి చెందిన తోపారం సాయిప్రసన్న అనే వ్యక్తి ఆదివారం పంక్షన్ కి వెళ్లి తిరిగివస్తుండగా జాతీయ రహదారిపై కడ్తాల్ దాటినా తరవాత,ఎదురుగా రాంగ్ రూట్ లో నిర్లక్షంగా వస్తున్నా టీఎస్ 18 డి 1678 నెంబర్ గల బైకు, ఢీకొనడంతో బాధితుడు రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితున్ని అంబులెన్సు లో నిర్మల్ హాస్పిటల్ కు తరలించారని, మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

# నంది అవార్డు గ్రహీతకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో సోమవారం నంది అవార్డు గ్రహీతకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎంఆర్ దాస్ మాట్లాడుతూ.. మండలానికి చెందిన కుశనపెల్లి దీప్తి విద్య ద్వారా ఎంతో మందిని వివిధ దేశాలకు పంపించి స్థిరపర్చినందుకు ఈ నెల 1న హైదరాబాద్ రవీంద్రభారతిలో నంది అవార్డు తీసుకున్న సందర్భంగా సోమవారం అంబేద్కర్ భవన్ లో ఘనంగా సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు. అంతే కాకుండా మునుముందు ఇంకా మంచి కార్యక్రమాలు చేసి భవిష్యత్తులో మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు శనిగారపు లింగన్న, మాలెం చిన్నన్న, తొగరు కాంతయ్య, దమ్మనారాయణ, చుంచు రమేష్, లింగంపెల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.